క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..



బచ్చన్నపేట: మండలం పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్ స్థానిక కార్యాలయంలో పార్టీలో చేరారు. వారికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ.. ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిని.. అభివృద్ధికి ఇప్పటికే నిధులు మంజూరు చేయించానని చెప్పారు. తనతో కాని పనులను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్ర నాయకుడు మండల శ్రీరాములు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు చెంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరికి మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



జనగామ: పట్టణంలోని గిర్నిగడ్డ ఏరియాలో ఆదివారం మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపునకు ఆయన కోడలు దివ్య గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఆమెతో భువనగిరి మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సర్పంచ్ సుంకరి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి దశదిన ఖర్మకు ఆదివారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, శాసన మండలి మాజీ ఛీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే రాజలింగం, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్ పాలనతోనే అభివృద్ధి

పాలకుర్తి: బీఆర్‌ఎస్ పాలనతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. ఆదివారం ఎల్లరాయని తొర్రూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలని ఓటర్లను కోరారు. రాంబాబు, గోనె మైసి రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుల రాంరెడి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత దయాకర్‌రావుదే


నియోజకవర్గంలో ధ్వంసమైన రోడ్లకు నిధులు మంజూరు చేయించి బాగుచేసిన ఘనత మంత్రి దయాకర్‌రావుకే దక్కుతుందని సర్పంచ్ వీరమనేని యాకాంతారావు అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలని విస్తృత ప్రచారం నిర్వహించారు.

హెల్మెట్ ధరించాలి



బచ్చన్నపేట: ద్విచక్రవాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.

కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు అని తప్పుడు ప్రచారం



జనగామ: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి టీడీపీ మద్దతు ఇస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ అన్నారు. ఆదివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజులుగా సోషల్ మీడియాలో నారా లోకేష్ పేరిట కాంగ్రెస్ పార్టీకి టీడీపీ మద్దతు అంటూ కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీ అధికారికంగా ఎవరికి మద్దతు ప్రకటించలేదన్నారు. తాళ్లపల్లి ఎల్లేష్, ఎండీ ఎక్బాల్, గొల్ల శ్రీనివాస్‌రావు, గుండె సందీప్, ఉల్లెంగుల అన్వేష్, అదునూరి బాలరాజు, బాల్నే రమేష్, శ్రీకాంత్, శేకర్, సాయి, పాల్గొన్నారు.

సింహస్వప్నం నల్లా నర్సింహులు



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గెరిల్లా యుద్ధతాంత్రికుడిగా నిజాం, విస్నూర్ దేశ్‌ముఖ్ విముక్తి పోరులో నల్లా నర్సింహులు సింహస్వప్నంగా నిలిచారని సీపీఐ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు జీతు ఎల్లయ్య, తీగల దయాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కడవెండిలో తెలంగాణ నరసింహులు వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ, బీఆర్‌ఎస్‌లు వేర్వేరుగా కలిసి ఆయన స్మారక స్తూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వారసురాలు నల్ల అరుణ, సర్పంచ్ పోతిరెడ్డి బెల్లీనారెడ్డి లీనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

నల్లాకు ఘన నివాళి

జనగామ: తెలంగాణ సాయుధ పోరాట వీరుడు నల్లా నర్సింహులు వర్ధంతిని పురస్కరించుకుని సూర్యాపేటరోడ్డు బతుకమ్మకుంటలో మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి, పద్మశాలీ సంఘం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.

నర్సింహులుకు పొన్నాల..

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య నల్లా నర్సింహులు సంస్మరణ సభలో పాల్గొని, ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.

‘బీజేపీదే అధికారం’

ఘన్‌పూర్ పార్టీ అభ్యర్థి విజయరామారావు



చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అంగడిలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నుంచి అభ్యర్థులుగా ఉన్న కడియం శ్రీహరి, ఇందిర ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏనాడైనా పాల్గొన్నారా అని ప్రశ్నించారు. ఒక ఉద్యమకారుడిగా ఓటు అడిగే హక్కు తనకే ఉందన్నారు. నాయకులు అంజిరెడ్డి, మంద వెంకన్న, గంటె ఉపేందర్, ఊరడి రాజు, జక్కుల లింగయ్య పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ పార్టీ ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగుల నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.4,016 పింఛన్ అందిస్తున్నారని, ఉగాది నుంచి నెలకు రూ.5,016 పెన్షన్ అందించనున్నారన్నారు.

దివ్యాంగులు బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలి

దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్ పార్టీకి దివ్యాంగులందరూ అండగా ఉండాలని, రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని రాష్ట్ర దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి అన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన



పార్టీలో చేరిన వారితో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



ఆరు గ్యారంటీ స్కీంలపై అవగాహన కల్పిస్తున్న కొమ్మూరి

- నియోజకవర్గంలో భూకబ్జాలు లేకుండా చేస్తా
- అబద్ధాలు, అవినీతికి కేరాఫ్ కేసీఆర్
- కాంగ్రెస్ జనగామ అభ్యర్థి ‘కొమ్మూరి’
- జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారం

జనగామ: కాంగ్రెస్‌తోనే సుపరిపాలన.. తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని 30, 13, 16, 15, 1వ వార్డులో పర్యటించారు. వందలాదిగా తరలివచ్చిన యువకులతో కొమ్మూరి ముందుకు సాగారు. ఆయా వార్డులు, కాలనీల్లో ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఆడబిడ్డల వివాహానికి రూ.లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీ పథకాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య ఆదరణ వస్తోందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో పేదలకు ఇచ్చిన ఇళ్లే తప్ప.. పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ సర్కారు జనగామలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇవ్వలేదని చెప్పారు. తల్లి సోనియాగాంధీ ఈ ప్రాంత బిడ్డల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని, ఆమె రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలను ఆంధ్రులుగా సంబోధించిన కేసీఆర్, నేడు ఆంధ్రప్రాంత వాసిగా లెక్కించే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మన వద్దకు పంపించారని విమర్శించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం పోరాటం చేస్తే.. కేసీఆర్ మాత్రం జనగామ ప్రాంతానికి సంబంధించిన నీళ్లను పక్క జిల్లాలకు దోచుకొని పోతున్నారని దుయ్యబట్టారు. నాడు ఆంధ్రోళ్లు దోచుకుంటే, నేడు మనవాళ్లే జిల్లాకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పేరు చెప్పి రూ.లక్ష కోట్లు సంపాదించుకున్న కేసీఆర్ ఇక్కడి వనరులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు అప్పగించారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఇక్కడకు వచ్చి ప్రచారం చేస్తే తాడుతో కట్టేసి బుద్ధి చెప్పాలని అన్నారు. పదేళ్ల క్రితం కేసీఆర్ ముత్తిరెడ్డిని పంపిస్తే.. వందల ఎకరాల భూములు కబ్జా చేసి ఈ ప్రాంతాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఇప్పటికైనా జనగామ ప్రాంత ప్రజలు మేలుకుని బీఆర్‌ఎస్ చెప్పే అబద్ధపు మాటలను నమ్మొద్దని, ఈసారి జరిగే ఎన్నికల్లో స్థానికుడినైన తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

పార్టీలో పలువురి చేరిక

పట్టణంలోని 23, 22, 8, 5వ వార్డుల నుంచి ఆయా పార్టీలకు చెందిన 300 మంది యువకులతో పాటు టీడీపీకి చెందిన స్టాలిన్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కొమ్మూరి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వేముళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచ రాములు, చారబుడ్ల దయాకర్ రెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, గాదెపాక రాంచందర్, బొట్ల నర్సింగరావు, గంగరబోయిన మల్లేష్, రామగళ్ల అరుణవిజయ్‌కుమార్, ముస్త్యాల చందర్, బనుక శివరాజ్‌యాదవ్, ఎండీ.అన్వర్, ఆకుల వేణుగోపాల్, కరుణాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బండారు శ్రీనివాస్, కడారు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాన్‌లో నీరు పట్టి..
ఓటు అడుగుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

మడమతిప్పని నేత కేసీఆర్



కురుమల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లా, పక్కన ఎగ్గె మల్లేశం



రాజేశ్వర్‌రెడ్డికి గొంగడి, గొర్రెపిల్ల బహూకరిస్తున్న కులస్తులు

- కురుమల సంక్షేమానికి పెద్దపీట
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసే బాధ్యత నాదే
- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి ‘పల్లా’

జనగామ: మాట ఇస్తే మడమ తిప్పని నేత సీఎం కేసీఆర్ అని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్‌లోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కురుమల ఆత్మీయ సమ్మేళనంలో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గె మల్లేశంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెంగాణలో కురుమల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ సర్కారు పనిచేసిందన్నారు. వారి ఆర్థికాభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.11 వేల కోట్లతో రెండు విడతలుగా గొర్రెలు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అత్యంత విలువైన కోకాపేట్‌లో కురుమ సంఘం భవనం, హాస్టల్, కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గొల్ల, కురుమలకు బ్రహ్మాండమైన పథకాలను అమలు చేస్తున్నామని, కులవృత్తులకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రిని మూడోసారి సీఎంగా గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనగామ నియోజకవర్గంలో కురుమలకు కమ్యూనిటీ హాల్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి తదితర డిమాండ్లు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కురుమలకు పటిష్టమైన నాయకత్వం ఉందని పేర్కొన్నారు.



8వ వార్డులో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రెడ్డి

పల్లాకు సంపూర్ణ మద్దతు : ఎగ్గె మల్లేశం

బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కురుమలు సంపూర్ణంగా మద్దతు ఇస్తారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అన్నారు. ఈ మేరకు తీర్మానం చేసినట్లు తెలిపారు. జనగామను రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన జిల్లాగా అభివృద్ధి చేసేందుకు రాజేశ్వర్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ఇక్కడికి పంపించారని పేర్కొన్నారు. నిత్యం ముఖ్యమంత్రితో సాన్నిహిత్యంగా ఉండే ‘పల్లా’ ఇక్కడికి రావడం జనగామ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. కులస్తులను ఆయన కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కురుమలకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి గౌరవించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

దివ్యాంగులకు పింఛన్లు..

దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. యశ్వంతాపూర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీకి దివ్యాంగులు దైవంతో సమానమని, సమాజంలో వారు గౌరవ ప్రదంగా బతకాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం రూ.4,016 పింఛన్ అందిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మూడోసారి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుత పింఛన్‌ను రూ.6,016కు పెంచుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, దివ్యాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన దివ్యాంగులు

పట్టణంలో ఇంటింటి ప్రచారం

జనగామ పట్టణంలోని 10వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. 7, 8 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బోనాలు, కోలాటాలతో ప్రజలు స్వాగతం పలికారు. ‘పల్లా’ వెంట రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తాళ్ల సురేష్‌రెడ్డి, నీల శ్రీజరాం మనోహర్, మల్లవరపు అరవింద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమునలింగయ్య, బండ యాదగిరి రెడ్డి, ముస్త్యాల దయాకర్, ఎంపీపీ మేకల కలింగ రాజు, నీల యాదగిరి, తిప్పారపు విజయ్ ఉన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపర్చండి

పాలకుర్తి బీజేపీ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి



దేవరుప్పుల: నిజాయితే మార్గంగా–అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని బీజేపీ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి కడవెండి, సీతారాంపురం, ధర్మగడ్డతండా, ధారావ్‌తండాలో ఆయన ఇంటింటా ప్రచారం చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ ఉన్నారు.

కుమ్మరులకు అండగా ఉంటాం..

జనగామ బీజేపీ అభ్యర్థి దశమంతరెడ్డి



జనగామ రూరల్: సామజాభివృద్ధిలో కుమ్మరుల పాత్ర గొప్పదని వారికి అండగా ఉంటానని బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశంలో కుల వృత్తులకు, చేతి వృత్తులకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. కుమ్మరి కులస్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. జిల్లా సాదనలో ఉద్యమించి ఇక్కడి ప్రాంత సమస్యలు తెలిసిన వాడినని, ఈసారి తనకు మద్దతు ఇచ్చి బీజేపీని ఆధరించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్‌ఎస్‌లో చేరిక

జనగామ:పొన్నాల క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరగా, కండువా కప్పి వారిని స్వాగతించారు.

చెక్‌పోస్టు సందర్శన

జఫర్‌గఢ్: ఎన్నికల నేపథ్యంలో మండల నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తహసీల్దార్ ఆంజనేయులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన ఆకోజు లక్ష్మణాచారి ఇటీవల మృతి చెందాడు. సీపీఎం గుడిసెల కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం ఆదివారం అందజేశారు.

బీఆర్‌ఎస్‌లోకి రామన్నగూడెం వాసులు

రఘునాథపల్లి: రామన్నగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రామన్నగూడెం బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది హనుమకొండలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కడియం గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు.

పొన్నాల సమక్షంలో ఖిలాషాపూర్ వాసులు

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పొన్నాల గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు.

జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్, మగ్దుం తండా గ్రామాలకు చెందిన పలువురు శ్రీహరి సమక్షంలో హనుమకొండలోని బీఆర్‌ఎల్‌లో చేరారు.

బీజేపీలోకి పలువురు..

లింగాలఘణపురం: మండలంలోని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి లింగా ఆదిత్య శనివారం రాత్రి మాదాసు వెంకటేశ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిక

జఫర్‌గఢ్: సాగరం గ్రామానికి చెందిన కాకతీయ యునివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుడు తీగల నాగరాజు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

నర్మెట: బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను బీఆర్‌ఎస్ నాయకులు ఇంకా మోసం చేయలేరని, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెల్దండ, కన్నెబోయినగూడెం, బొమ్మకూర్, మల్కపేటలతో పాటు పలుతండాల్లో శ్రేణులతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు మేలు

రఘునాథపల్లి: కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. గ్యారంటీ స్కీంలపై మండలంలోని ఫతేషాపూర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఇంటింటి ప్రచారం

జఫర్‌గఢ్: వడ్డెగూడెంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రజా సేవ కోసం పనిచేస్తా..

చిల్పూరు: ప్రజా సేవ కోసమే పనిచేస్తా.. అందుకు తనకు ఓటువేసి గెలిపించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి మారపాక రమేష్ కోరారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో లక్ష్మీనర్సింహ సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు.

బడుగుల రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం

దేవరుప్పుల: బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాధికారం తేవడమేగా బీఎస్పీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బసవగళ్ల సిద్ధయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు.

మైనార్టీల చూపు బీఆర్‌ఎస్ వైపు

నర్మెట: రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేసిన సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని, మైనార్టీలంతా బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్ అన్నారు. మండల కేంద్రంలోని జమామజీద్‌లో ఆదివారం నమాజ్ అనంతరం ముస్లింలతో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు.

‘యశస్వినిరెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు’

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి యశస్వినిరెడ్డికి ఎలాంటి ఆటంకాలు లేవని, ఆమె చేతిలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓడిపోవడం ఖాయం అని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటమి భయంతో దయాకర్‌రావు లేని పోని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాయకులు బండి సుధాకర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, వెంగళ్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, పలు గ్రామాలకు చెందిన వారు భారీ సంఖ్యలో ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

విజయవంతం చేయాలి

తరిగొప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్: హైదరాబాద్‌లో ఈనెల 11న తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకుడు చుంచు రాజు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు చింతల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రం ప్రధాన కూడలి వద్ద మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే ఘన్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం మాదిగ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.